


# కరపత్రం

SINCE 2014

మంగళవారం అక్టోబరు 21 2025 | సంపుటి : 2 | సంచిక : 18 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4



## భారత్ పర్యటనకు నెతన్యాహు..
# అమెరికాకు షాక్!

- నెతన్యాహు భారత్ పర్యటనకు సిద్ధం
- అమెరికా ఒత్తిడిని పక్కనపెట్టిన ఇజ్రాయెల్
- రక్షణ, అంతరిక్షం, వాణిజ్యం ఒప్పందాలు వీలున్నాయి
- భారత్–ఇజ్రాయెల్ వ్యూహాత్మక బంధం బలపడనుంది
- ప్రపంచ దౌత్య వేదికపై భారత్ ప్రభావం పెరుగుతోంది

**జెరూసలేం:**
భారత్–ఇజ్రాయెల్ మధ్య దౌత్య సంబంధాల్లో కీలక పరిణామం చోటు చేసుకోనుంది. ఈ ఏడాది చివరిలో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు భారత్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటనతో రెండు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపడే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

**అమెరికా ఒత్తిడిని పక్కనపెట్టి భారత్ వైపు అడుగులు**

చైనా, భారత్, రష్యా వంటి దేశాలపై టారిఫ్‌ల పేరుతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు దిగుతున్నారు. హమాస్‌తో యుద్ధాన్ని ఆపకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఇజ్రాయెల్‌కు హెచ్చరించారు. ఆ హెచ్చరికలకు తలొగ్గి కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ ముందుకు వచ్చింది. అయినప్పటికీ హమాస్‌తో కాల్పుల విరమణ ఒప్పందం ఉన్నప్పటికీ.. ఆ సంస్థ పూర్తిగా ఆయుధాలు విడిచిపెట్టి లొంగిపోయే వరకు గాజాలో యుద్ధం ముగియదని ఆయన స్పష్టం చేశారు. ఈ పరిస్థితుల్లో, అమెరికా ఒత్తిడిని పక్కనపెట్టి భారత్‌తో సత్సంబంధాలను మెరుగుపరచేందుకు ఇజ్రాయెల్ ప్రధాని భారత్‌లో పర్యటించనున్నారంటూ పలు అంతర్జాతీయ మీడియా కథనాలు వెలుగులోకి వచ్చాయి.



## సీఎం రేవంత్‌రెడ్డితో
# కొండా సురేఖ దంపతుల భేటీ

**హైదరాబాద్:**
సీఎం రేవంత్‌రెడ్డిపై కొండా సురేఖ దంపతులు భేటీ అయ్యారు. సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్ పాల్గొన్నారు. ఇటీవల సురేఖ కూతురు సుస్మిత చేసిన వ్యాఖ్యలు కలకలంగా రేపిన సంగతి తెలిసిందే. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సలహాదారు వేం నరేందర్‌రెడ్డి తదితరులు తన తల్లిదండ్రులపై కుట్ర చేస్తున్నారంటూ సుస్మిత ఘాటైన విమర్శలు చేశారు.కొండా సురేఖ, మురళికి ఏం జరిగినా పరిణామాలు తీవ్రంగా ఉంటాయని కూడా ఆమె హెచ్చరించారు. దీంతో ఇటు కాంగ్రెస్ పార్టీలో.. అటు అధికారవర్గాల్లో ఆమె వ్యాఖ్యలు దుమారం రేపాయి.

## నేడే దీపక్ రెడ్డి నామినేషన్..
## ముగ్గురు బీజేపీ ముఖ్యమంత్రుల రాక!



**హైదరాబాద్:**
ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికపై ప్రధానంగా చర్చ నడుస్తోంది. ఉప ఎన్నికలో ఎవరు గెలుస్తారు అనే ఉత్కంఠ నెలకొంది. ప్రధాన పార్టీలు విజయం కోసం ?ప్రణాళికలు రచిస్తున్నాయి. ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాయి. మరోవైపు.. ఉప ఎన్నిక నేపథ్యంలో భారీ సంఖ్యలో నామినేషన్లు దాఖలు అవుతున్నాయి.

2లో..



2 లో

## వచ్చే ఎన్నికల్లో వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే: కేటీఆర్

**హైదరాబాద్:**
మాదాపూర్‌లోని సున్నం చెరువు ప్రాంతాన్ని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పరిశీలించారు. హైడ్రా బాధితులతో కలిసి సున్నం చెరువు ప్రాంతానికి వెళ్లారు. కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ వాసులతో మాట్లాడి ప్లాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు.



## స్వీట్స్ షాప్‌లపై ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

**హైదరాబాద్:**
నగరంలోని పలు స్వీట్స్ షాపుల్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. స్వీట్స్ తయారీలో విచ్చలవిడిగా రసాయన పదార్థాలు వాడుతున్నట్టు గుర్తించారు. సుమారు 45 షాపులపై దాడులు నిర్వహించారు.

## నల్గొండ జిల్లాలో దారుణం...
# ఇద్దరు చిన్నారులను చంపి తల్లి ఆత్మహత్య



**కొండమల్లేపల్లి:**
నల్గొండ జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. కొండమల్లేపల్లిలో ఓ మహిళ ఇద్దరు చిన్నారులను చంపి ఆపై తానూ ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. సోమవారం తెల్లవారుజామున ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. మృతులను బాపట్ల జిల్లా జనకవరం గ్రామానికి చెందిన కుంచాల నాగలక్ష్మి (27), అవంతిక (9), భవన్ సాయి (7)గా గుర్తించారు. కుటుంబ కలహాలతోనే తల్లి తన ఇద్దరు పిల్లలను చంపి ఆపై బలవన్మరణానికి పాల్పడినట్లు భావిస్తున్నారు.

## సీఎం వద్దే హెూంశాఖ..
# పోలీసులకే రక్షణ లేదు



2 లో

**హైదరాబాద్:**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దే హెూంశాఖ ఉన్నప్పటికీ రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులో లేవని ఘాటు విమర్శలు చేశారు మాజీ మంత్రి హరీష్ రావు. ప్రభుత్వంలోని పెద్దలు గుండాల మాదిరిగా ప్రవర్తిస్తున్నారు. పోలీసులకే రక్షణ లేకుండా పోయింది అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు దీపావళి సందర్భంగా హైదరాబాద్‌లోని భాగ్యలక్ష్మి ఆలయంలో అమ్మవారి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం, హరీష్ రావు మాట్లాడుతూ.. ఒక రౌడీషీటర్.. పోలీసును హత్య చేసిన ఘటన రాష్ట్రంలో శాంతి భద్రతలు ఎలా ఉన్నాయో బహిర్గతం చేసింది. పోలీసులకే రక్షణ లేకపోవడమేంటి?.

## కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి కోటి ఆర్థిక సాయం: డీజీపీ





**హైదరాబాద్:**
తెలంగాణలో లా అండ్ ఆర్డర్‌ను కాపాడేందుకు పోలీసు శాఖ నిబద్ధతో ఉందని తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి స్పష్టం చేశారు. కానిస్టేబుల్ ప్రమోద్ హత్యకేసు నిందితుడు రియాజ్ ఎన్‌కౌంటర్‌ను డీజీపీ శివధర్‌రెడ్డి ధృవీకరించారు. ఈ సందర్భంగా డీజీపీ శివధర్‌రెడ్డి మాట్లాడుతూ.. ‘విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి అండగా ఉంటాం. కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి రూ.కోటి ఆర్థిక సాయం, ప్రమోద్ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం. 300గజాల ఇంటి స్థలం మంజూరు చేస్తాం. ప్రమోద్ ఉద్యోగ విమరణ పొందే వరకు వచ్చే శాలరీని వారి కుటుంబానికి అందిస్తాం.దీంతో పాటు ప్రమోద్ కుటుంబానికి పోలీస్ భద్రత సంక్షేమం నుంచి రూ.16లక్షలు,పోలీస్ వెల్ఫేర్ నుంచి రూ.8లక్షల పరిహారం ఇస్తాం. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళి. కానిస్టేబుల్ ప్రమోద్‌కు పోలీస్ శాఖ తరుపున నివాళులు’ అని తెలిపారు.

**02**

**రియాజ్ ఎన్ కౌంటర్**
కానిస్టేబుల్ ప్రమోద్ హత్య కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసు నిందితుడు రియాజ్(24) ఎన్‌కౌంటర్‌లో మృతి చెందాడు. ఇంతకు ముందు ఇలాంటి ప్రచారమే జరగ్గా.. పోలీసులు దానిని ఖండించిన సంగతి తెలిసిందే.

## మంత్రివర్గ విషయాలపై చర్చకు సిద్ధమా?..

**- హరీశ్‌కు మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సవాల్**

- » “వెంకటేశ్వర దేవాలయంలో ప్రమాణం చేస్తా” అన్నారు
- » “మంత్రులను దండుపాళ్యం ముఠా అంటారా?”
- » బీసీ రిజర్వేషన్ అడ్డుకుంటున్న భారాస–భాజపాలపై విమర్శ
- » “కేసీఆర్ హయాంలో దళిత మంత్రికి స్వేచ్ఛ లేదు”
- » “భారాసకు ప్రజలు బుద్ధి చెబుతారు” – అడ్లూరి




2లో

సుభాష్‌నగర్(కరీంనగర్),
మంత్రివర్గ సమావేశంలో ఏం జరిగిందనే అంశంపై మాజీ మంత్రి హరీశ్‌రావు చర్చకు రావాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమశాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సవాల్ విసిరారు. ఆదివారం కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

## అదే నిజమైతే.. ఇండియా భారీ సుంకాలు చెల్లించాల్సిందే:
## భారత్ కు మరోసారి ట్రంప్ వార్నింగ్

2 లో

## పోలీసుల పేరుతో వచ్చే ఇలాంటి కాల్స్‌తో జాగ్రత్త!
## - సజ్జనార్ విజ్ఞప్తి



మీ పిల్లలను కిడ్నాప్ చేశామంటూ పోలీసుల పేరుతో వచ్చే ఫోన్ కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ విజ్ఞప్తి చేశారు. పిల్లల పేర్లు చెప్పి, వారు ఏడుస్తున్న శబ్దాన్ని వినిపిస్తే మానసికంగా ఆందోళనకు గురై భయపడొద్దని సూచించారు. ఈ మేరకు ఆయన ఓ నకిలీ కాల్‌తో కూడిన వీడియోను ‘ఎక్స్’లో పోస్టు పెట్టారు.“అత్యాశ, భయం.. ఈ రెండే సైబర్ నేరగాళ్లకు వరంలా మారుతున్నాయి. ఈ నేరాలకు చెక్ పెట్టాలంటే అవగాహనతో కూడిన అప్రమత్త అవసరం. మీ పిల్లలు, బంధువుల వ్యక్తిగత విషయాలను ఎట్టి పరిస్థితుల్లో సోషల్ మీడియాలో షేర్ చేయొద్దు. ఇలాంటి బెదిరింపు కాల్స్ వస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వండి. హెల్ప్‌లైన్ నంబర్ 1930కు కాల్ చేయడం ద్వారా గానీ, జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్ http://cybercrime.gov.in లో గానీ ఫిర్యాదు చేయండి” అని విజ్ఞప్తి చేశారు.

# కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి కోటి ఆర్థిక సాయం: డీజీపీ

మొదటిపేజీ తరువాయి
అయితే.. స్వయంగా తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఈ విషయాన్ని ధృవీకరించారు. నిజామాబాద్ ప్రభుత్వాసుపత్రిలోని ఖైదీల వార్డులో చికిత్స పొందుతున్న రియాజ్ సోమవారం పారిపోయే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో ఓ ఏఆర్ కానిస్టేబుల్ నుంచి గన్ లాక్కునే ప్రయత్నం చేశాడు. ఈ ఘర్షణలో కానిస్టేబుల్‌కు గాయాలయ్యాయి. ఆపై పారిపోతున్న రియాజ్‌పై పోలీసులు కాల్పులు జరపగా.. అక్కడిక్కడే మృతి చెందాడు.
ఖరియాజ్ ఎన్‌కౌంటర్‌పై డీజీపీ శివధర్‌రెడ్డి స్పందించారు. "పోలీసుల కాల్పుల్లోనే రియాజ్ చనిపోయాడు. ఆస్పత్రి నుంచి పారిపోతున్న క్రమంలో అతను మరోసారి దాడికి తెగబడ్డాడు. బయట కాపలా ఉన్న పోలీసుల దగ్గర ఉన్న వెపన్ లాక్కుని కాల్పులు జరిపే ప్రయత్నం చేశాడు. అందుకే పోలీసులు ఎదురు కాల్పులు జరపాల్సి వచ్చింది. ఒకవేళ రియాజ్ గన్‌ఫైర్ చేసి ఉంటే చాలా ప్రాణాలు పోయేవే. ప్రజల ప్రాణాలు కాపాడే ప్రయత్నంలో పోలీసులు కాల్పులు జరపాల్సి వచ్చింది అని అన్నారు.

# సీఎం వద్దే హోంశాఖ.. పోలీసులకే రక్షణ లేదు

మొదటిపేజీ తరువాయి
ముఖ్యమంత్రి దగ్గర హోమ్ శాఖ ఉన్నప్పటికీ రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులో లేవు. కానిస్టేబుల్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలి. ప్రభుత్వంలోని పెద్దలు గుండాల లాగా ప్రవర్తిస్తున్నారు. పోలీసులకే రక్షణ లేకుండా పోయింది.
పారిశ్రామికవేత్తలకు తుపాకులు పెట్టి అక్రమ వసూళ్లకు పాల్పడేది వాస్తవం కాదా?. మంత్రి కొండా సురేఖ కుటుంబ సభ్యులే అంత ఓపెన్‌గా మాట్లాడుతుంటే.. ఇంకా తప్పు జరగలేదని ఎవరు భావించాల్సి ఉంటుంది?. ఈ అంశంపై సిట్ విచారణ చేపట్టాలి. పెట్టుబడిదారులను బెదిరించి.. గన్ కల్చర్ చేపట్టి వాటాలు పంచుకుంటున్నారు. మేము అగ్రికల్చర్‌ను తీసుకొస్తే.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం గన్ కల్చర్‌ను తీసుకొచ్చింది అంటూ ఘాటు విమర్శలు చేశారు.

# మంత్రివర్గ విషయాలపై చర్చకు సిద్ధమా?..

మొదటిపేజీ తరువాయి
"రాష్ట్ర మంత్రులను హరీశ్‌రావు దండుపాళ్యం ముఠా అని అంటారా? మంత్రివర్గ సమావేశంలో ప్రజలు, రైతులకు సంబంధించిన సమస్యలపై చర్చ జరిగింది. వ్యక్తిగత అంశాలు చర్చకు రాలేదు. దీనిపై సిద్దిపేట వెంకటేశ్వర దేవాలయంలో ప్రమాణం చేయడానికి నేను సిద్ధం. సమయం, తేదీ హరీశ్‌రావే చెప్పాలి. కేసీఆర్ కుటుంబం గురించి కల్వకుంట్ల కవిత అన్న మాటలకు ముందు జవాబు చెప్పాలి. భారాస, భాజపాలు ఏకమై బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్నాయి. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు అసెంబ్లీలో తీర్మానం చేసి.. కేంద్రానికి పంపించాం. ఈ విషయంపై మేం కేంద్రం వద్దకు వెళ్తే ప్రతిపక్షాలు కలిసి రాలేదు. భారాస ప్రభుత్వ హయాంలో మంత్రివర్గంలో ఎవరికైనా స్వేచ్ఛ ఉండేదా? ఏనాడైనా కేసీఆర్ పక్కన దళిత మంత్రి కూర్చున్నారా? వీటికి సమాధానం చెప్పాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో భారాసకు ప్రజలు బుద్ధి చెబుతారు" అని అడ్లూరి అన్నారు. సమావేశంలో సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి
హైడ్రా బాధితులతో కలిసి దీపావళి వేడుకలు నిర్వహించారు.
ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. "పేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం గూడు లేకుండా చేసింది. ఎన్నో ఏళ్లుగా ఉంటున్న వారిని దౌర్జన్యంగా వెళ్లగొట్టింది. హైదరాబాద్‌లో హైడ్రా వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడ్డాయి. వచ్చే ఎన్నికల్లో మళ్లీ కేసీఆర్ ప్రభుత్వమే వస్తుంది. ఇంకో రెండేళ్లలో తెలంగాణ మళ్లీ వెలుగులు చూడొచ్చు" అని వ్యాఖ్యానించారు. కేటీఆర్ వెంట మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్సీ శంభీపుర్ రాజు, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి ఉన్నారు.

### హైడ్రా అనేది అందరికీ సమానంగా ఉండాలి: హరీశ్‌రావు

పేదల ఇళ్ల కూల్చివేతలు ఆగాలంటే జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించాలని భారత రాష్ట్ర సమితి నేత హరీశ్ రావు అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం హైదర్‌షా కోట్‌లో హైడ్రా మూసీ బాధితులతో దీపావళి పండుగ చేసుకున్నారు. "మూసీ సుందరీకరణ పేరిట పేదల ఇళ్లు కూలగొట్టడం దుర్మార్గం. కంటికి రెప్పలా కాపాడాల్సిన ప్రభుత్వం కంటికి కునుకు లేకుండా చేస్తోంది. బడా పారిశ్రామికవేత్తల కోసం పేదల బతుకులు కూలుస్తారా? హైడ్రా అనేది అందరికీ సమానంగా ఉండాలి. రేవంత్ రెడ్డి సీఎం అంటే చీఫ్ మినిస్టర్ కాదు.. కటింగ్ మాస్టర్. కేసీఆర్ కట్టిన ఫ్లైఓవర్లకు రిబ్బన్ కట్ చేస్తున్నారు. సంక్షేమ పథకాలకు కోత పెట్టారు" అని విమర్శించారు. మూసీ పరీవాహక ప్రాంతాల ప్రజలకు తమ పార్టీ అండగా ఉంటుందన్నారు.

# భారత్ పర్యటనకు నెతన్యాహు.. అమెరికాకు షాక్!

మొదటిపేజీ తరువాయి

### వ్యూహాత్మక రంగాల్లో సహకారం

నెతన్యాహు పర్యటన సందర్భంగా ఇరు దేశాలు శాస్త్ర సాంకేతిక రంగం, అంతరిక్ష పరిశోధనలు, రక్షణ, వాణిజ్యం, వ్యవసాయం, నీటి నిర్వహణ వంటి కీలక రంగాల్లో భారత్‌తో ఒప్పందాలు కుదుర్చుకునే అవకాశముంది. ఇప్పటికే ఇజ్రాయెల్, భారత్ మధ్య రక్షణ రంగంలో అనేక ఒప్పందాలు కొనసాగుతున్నాయి. ఈ పర్యటన ద్వారా వాటిని మరింత విస్తరించే అవకాశం ఉంది.

### అంతర్జాతీయ రాజకీయాల్లో భారత్ పాత్ర

ఈ పరిణామం ద్వారా భారత్ అంతర్జాతీయ రాజకీయాల్లో తన ప్రాధాన్యతను మరోసారి నిరూపించుకుంటోంది. అమెరికా, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతల సమయంలో భారత్‌తో ఇజ్రాయెల్ సత్సంబంధాలను మెరుపరచడం, భారత్‌కు ఉన్న వ్యూహాత్మక ప్రాధాన్యతను సూచిస్తుంది.
ప్రపంచ వేదికపై భారత్ తన దౌత్య నైపుణ్యాన్ని సమర్థంగా ప్రదర్శిస్తోంది. అమెరికా టారిఫ్ బెదిరింపులకు వెనక్కి తగ్గకుండా, ఆర్థికంగా అభివృద్ధి చెందిన దేశాలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ..అంతర్జాతీయ స్థాయిలో తన స్థానాన్ని మరింత బలపరుస్తోంది. ఇప్పటికే ఆప్తమిత్రుడిగా ఉన్న రష్యాతో చమురు కొనుగోలు ద్వారా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలపరుచుకుంది.
ఓ వైపు యుద్ధం వల్ల తీవ్రంగా నష్టపోయిన గాజా ప్రజలకు మానవతా సహాయం అందిస్తూ, మరోవైపు ఇజ్రాయెల్‌తో సైనిక పరమైన ఒప్పందాలు కుదుర్చుకుంటూ, సమతుల్యమైన దౌత్యాన్ని కొనసాగిస్తోంది. ఈ విధంగా, భారత్ తన అంతర్జాతీయ సంబంధాలను వ్యూహాత్మకంగా విస్తరించుకుంటూ, ప్రపంచ రాజకీయాల్లో కీలకంగా వ్యవహరిస్తోంది.

# ఆశ్చర్యం, అద్భుతం.. శ్రీకృష్ణుడి చుట్టూ రోజూ ప్రదక్షిణలు చేస్తోన్న చూపులేని ఆవుదూడ



చూపులేని లేగదూడ రోజూ శ్రీకృష్ణుడి విగ్రహం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. హైదరాబాద్ శివారులోని బాటసింగారం వద్ద యుగతులసి ఫౌండేషన్ గోమహాక్షేత్రంలో ఈ దృశ్యం రోజూ సాక్షాత్కారమవుతుంది. అలా చేయాలని దానికి ఎవరూ శిక్షణ ఇవ్వలేదని నిర్వాహకులు చెబుతున్నారు. ..
ఆశ్చర్యం.. అద్భుతం.. హైదరాబాద్ నగర శివారులోని బాటసింగారం వద్ద జాఫర్‌గూడలో ఒక ఆశ్చర్యకరమైన సంఘటన అందరినీ ఆకట్టుకుంటోంది. చూపులేని ఒక లేగదూడ ప్రతి రోజు శ్రీకృష్ణుడి విగ్రహం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. ఈ విశేషం 'యుగతులసి ఫౌండేషన్' ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గోమహాక్షేత్రంలో జరుగుతోంది. సుమారు రెండేళ్ల వయసు ఉన్న ఈ లేగదూడకు 'సంధ్య' అని పేరు పెట్టారు. ఫౌండేషన్ సభ్యులే ఈ దృశ్యాన్ని రోజూ అది చేస్తోన్న పని చూసి ఆశ్చర్యపోతున్నారు.
రెండేళ్ల క్రితం కబేళాకు తరలిస్తున్న ఓ గోమాతను మేము రక్షించామని ఫౌండేషన్ ఛైర్మన్, టీటీడీ మాజీ పాలకమండలి సభ్యుడు కొలిశెట్టి శివకుమార్ తెలిపారు. కొన్ని రోజులకే ఆ గోమాత ఈ లేగదూడకు జన్మనిచ్చిందని వివరించారు. దానికి సంధ్య అని పేరు పెట్టారట. చూపులేని ఈ లేగదూడ గోమహాక్షేత్రంలోని శ్రీకృష్ణుడి విగ్రహం చుట్టూ ప్రతి ఉదయం, సాయంత్రం సమయాల్లో మూడు సార్లు ప్రదక్షిణలు చేస్తోంది. దానికి అలా చేయడాన్ని ఎవరూ శిక్షణ ఇవ్వలేదని ఆయన వివరించారు.
ఈ దృశ్యాన్ని శివకుమార్ స్వయంగా వీడియోగా చిత్రీకరించి సామాజిక మాధ్యమాల్లో షేర్ చేయగా, అది క్షణాల్లో వైరల్ అయింది. చాలా మంది ఈ దృశ్యాన్ని చూసి.. ఇది భక్తి, దైవానుగ్రహం కలిసిన అరుదైన సంఘటన అని కామెంట్లు చేస్తున్నారు.
'నందగోకులం' పేరుతో గోమహాక్షేత్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కుటీరంలో ఈ లేగదూడ సంధ్యను సంరక్షిస్తున్నారు. ప్రతిరోజూ భక్తి భావంతో శ్రీకృష్ణుడి విగ్రహం చుట్టూ తిరుగుతున్న ఈ దూడను చూసి.. ఆ ప్రదేశానికి వచ్చే ప్రతి ఒక్కరూ మంత్ర ముగ్ధులవుతున్నారు.

# మోసాన్ని కూడా కాపీ కొట్టిన ముఠా.. చివరికి ఏమైందంటే..?



నల్గొండ జిల్లా పీఏపల్లి మండలం వద్దిపట్ల పలుగు తండాకు చెందిన రమావత్ మధునాయక్ పదవ తరగతి తర్వాత చిన్న చిన్న ఉద్యోగాలు చేశాడు. ఇదే తండాకు చెందిన బాలాజీ నాయక్ అధిక వడ్డీ ఆశ చూపి గిరిజనుల నుంచి కోట్ల రూపాయలు కొల్లగొట్టాడు. బాలాజీ నాయక్ వద్ద మధు నాయక్ కొంతకాలం ఏజెంట్‌గా పని చేశాడు. ఖరీదైన కార్లు, విలువైన ఆస్తులతో లగ్జరీ లైఫ్ గడుపుతున్న బాలాజీ నాయక్‌ను చూశాడు. బాలాజీ నాయక్ మాదిరిగానే తాను కూడా లగ్జరీ లైఫ్ ఎంజాయ్ చేయాలని మధు నాయక్ భావించాడు. ఇందుకోసం బాలాజీ నాయక్ మాదిరిగానే అధిక వడ్డీ ఆశ చూపి పెద్ద మొత్తంలో కోట్ల రూపాయలతో ఉడయించాలని మధు నాయక్ పెద్ద ప్లాన్ వేశాడు.
తన బావలు భరత్, బాబు, రమేశ్‌లతో మధు నాయక్ ముఠాగా ఏర్పడ్డాడు. గిరిజన ప్రాంతాల ప్రజలే వారి టార్గెట్.. అధిక వడ్డీ ఆశ చూపి ఉన్నదంతా ఊడ్చేస్తున్నారు కేటుగాళ్లు.. వందల వడ్డీ చూపించి కోట్లను కొల్లగోడుతున్నారు. హైదరాబాదులో గోకులనందన (%+చీ%) ఇన్ఫ్రా ఐడియా ప్రైవేట్ కంపెనీ పెట్టి రియల్ ఎస్టేట్ ఆఫీసు ఏజెంట్లను నియమించారు. జహీరాబాద్ దగ్గర వెంచర్లు, హైదరాబాద్‌లో పబ్బులు, స్పా సెంటర్లు, కర్నూల్‌లో సిమెంట్ ఫ్యాక్టరీ ఉందని తప్పుడు డాకుమెంట్స్‌తో అమాయక గిరిజనులను బురిడీ కొట్టించారు. నెలకు 15-18 రూపాయలు అధిక వడ్డీ ఆశ చూపి మాయ మాటలతో గిరిజన ప్రాంతాల నుండి కోట్ల రూపాయలు కొల్లగొట్టారు. జనానికి కుచ్చుటోపి పెట్టిన కోట్లాది రూపాయలతో లగ్జరీ కార్లు, బంధువులు, స్నేహితుల పేరిట ఖరీదైన భవనాలు, భూములు కొనుగోలు చేశారు.
అమాయకుల నుంచి కొల్లగొట్టిన కోట్ల రూపాయల డబ్బులతో పబ్ అండ్ బార్, స్పా సెంటర్ లలో 2.5 కోట్లు, %క్రూా% బెట్టింగ్, స్టాక్ మార్కెట్‌లో ట్రేడింగ్ చేసి ముఠా నష్టపోయింది. ఇదే సమయంలో జనానికి శఠగోపం పెట్టిన బాలాజీ నాయక్‌ను పోలీసులు అరెస్టు చేశారు. దీంతో కొద్ది నెలలుగా బాధితులకు అసలు వడ్డీ చెల్లించకుండా తప్పించుకు తిరుగుతున్న మధు నాయక్‌పై బాధితులు ఒత్తిడి పెంచారు. దీంతో మధు నాయక్ పారిపోవడంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు. రంగంలోకి దిగిన పోలీసులు మధు నాయక్ ముఠా గుట్టు రట్టు చేశారు. 9 మంది ముఠా సభ్యులను అరెస్టు చేయడంతో పాటు వారి నుంచి విలువైన భూమి పత్రాలు, నాలుగు కార్లు, 9 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. దళారులను నమ్మి మోసపోవద్దని ఆయన బాధితులకు సూచించారు. బాధితులు తమను ఆశ్రయిస్తే విచారణ చేసి నిందితుల ఆస్తులను కూడా జప్తు చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు.

# అదే నిజమైతే.. ఇండియా భారీ సుంకాలు చెల్లించాల్సిందే:

మొదటిపేజీ తరువాయి
రష్యా ఆయిల్ కొనుగోలు విషయంలో ఇండియాకు మరోసారి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు. రష్యా నుంచి ముడి చమురు కొనుగోళ్లు ఆపేంత వరకు ఇండియా భారీ సుంకాలు చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఇకపై ఇండియా ఇలాంటి పని చేయదని అనుకుంటున్నానని అన్నారు. తన అధికారిక ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో విలేకరులతో మాట్లాడిన ట్రంప్.. రష్యా నుంచి చమురు కొనుగోలు ఆపేస్తామని భారత ప్రధాని మోడీ తనకు మాటిచ్చారని తన వ్యాఖ్యలను పునరుద్ఘాటించారు.
అయితే.. ఈ వ్యాఖ్యలను భారత్ తిరస్కరించిందని మీడియా ప్రతినిధులు ట్రంప్ కు గుర్తు చేయగా.. అదే నిజమైతే ఇండియా భారీ సుంకాలు చెల్లిస్తూనే ఉంటారని స్పష్టం చేశారు. కానీ ఇండియా ఇకపై అలా చేయాలనుకోవడం లేదని పేర్కొన్నారు. రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు ఆపేస్తామని మోడీ తనకు మాటిచ్చారని వారంలోనే ట్రంప్ మూడోసారి కామెంట్ చేయడం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు ట్రంప్ వ్యాఖ్యలను భారత విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది. దేశ పౌరుల అవసరాలకే భారత్ తొలి ప్రాధ్యానత ఇస్తుందని పరోక్షంగా ట్రంప్ వ్యాఖ్యలకు ఇండియా కౌంటర్ ఇచ్చింది.
కాగా, మూడేళ్లుగా ఉక్రెయిన్?తో యుద్ధం చేస్తోన్న రష్యాతో వాణిజ్యం చేయొద్దని ప్రపంచ దేశాలను ట్రంప్ హెచ్చరిస్తున్న విషయం తెలిసిందే. అయితే.. భారత్ మాత్రం దేశ అవసరాల దృష్ట్యా రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటుంది.
తన మాట ధిక్కరించి రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు చేస్తోందన్న అక్కసుతో ఇండియా ఎగుమతులపై ట్రంప్ 25 శాతం అదనపు సుంకాలు విధించాడు. అయినప్పటికీ దేశ ప్రయోజనాల దృష్ట్యా రష్యా నుంచి చమురు కొనుగోలును ఇండియా ఆపలేదు. ఈ నేపథ్యంలో రష్యా ఆయిల్ కొనుగోలు విషయంలో ఇండియాకు మరోసారి వార్నింగ్ ఇచ్చారు ట్రంప్.

# నేడే దీపక్ రెడ్డి నామినేషన్.. ముగ్గురు బీజేపీ ముఖ్యమంత్రుల రాక!

మొదటిపేజీ తరువాయి
ఇక, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి రేపు(మంగళవారం) తన నామినేషన్ వేయనున్నారు. ఈ క్రమంలో యూసఫ్‌గూడ హైలం కాలనీ నుంచి షేక్‌పేట్ తహశీల్దార్ ఆఫీస్ వరకు నామినేషన్ ర్యాలీ చేపట్టనున్నట్లు సమాచారం. ఆయన నామినేషన్ కార్యక్రమానికి బీజేపీ పాలిత రాష్ట్రాల ముగ్గులు సీఎంలు ముఖ్యఅతిథిలుగా రానున్నట్లు తెలుస్తోంది.
ఇప్పటికే గోవా సీఎం ప్రమోద్ సావంత్ అధికారికంగా కన్ఫరేషన్ ఇచ్చారు. అసోం, మహారాష్ట్ర ముఖ్యమంత్రుల కన్ఫరేషన్ కోసం తెలంగాణ బీజేపీ నేతలు ఎదురుచూస్తున్నారు. కాగా, నామినేషన్ ర్యాలీలో తెలంగాణ బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నేతలు పాల్గొననున్నారు. పెద్ద ఎత్తున జనసమీకరణతో భారీ ర్యాలీకి తెలంగాణ బీజేపీ ప్లాన్ చేసింది.

# ఛీ.. ఛీ.. ఇలాంటి కూతురు ఎవరికీ ఉండొద్దు.. కన్న తల్లిని చంపి.. కడియాల కోసం కాలు కోసి..

డబ్బులు, ఆస్తుల కోసం కొంతమంది మనుషులు ఎంతకైనా తెగిస్తున్నారు.. అయిన వారిని సైతం కడతేర్చడానికి వెనకడుగు వేయడం లేదు.. తల్లి, చెల్లి, అన్న, తమ్ముడు ఇలాంటి బంధాలు ఏమి చూడడం లేదు.. ఆస్థిని, డబ్బును దక్కించుకోవడం కోసం సొంత కుటుంబ సభ్యుల ప్రాణాలను అవలీలగా తీసేస్తున్నారు.. కానీ చేసిన తప్పును చాలా రోజులు దాచలేరు కదా.. అందుకే చివరికి పోలీసులకు చిక్కి ఊచలు లెక్కిస్తున్నారు.. ఇలాగే 20 గుంటల భూమి కోసం కోసం నవమాసాలు మోసి కని పెంచిన కన్న తల్లిని చంపేసింది ఓ కూతురు.. అసలు కూతురు అనే పదానికే ఇమే అర్హురాలు కాదు.. వివరాల్లోకి వెళ్తే.. సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం మినాజీపేటలో జరిగిన ఈ దారుణ ఘటనలో మంకని బాలమణి (55) అనే మహిళ.. తన కూతురి చేతిలో హత్యకు గురైంది.. తల్లిని హత్య చేసి, తల్లి కాలును కత్తితో కోసి.. కాలికి ఉన్న వెండి కడియాలు కాజేసింది.మినాజీపేటకు చెందిన మంకని బాలమణి (55), చిన్న బాల నర్సయ్య దంపతులకు లావణ్య, నవనీత అనే ఇద్దరు కుమార్తెలు.. పెద్ద కూతురు లావణ్యకు ములుగు మండలం తునికి బొల్లారం గ్రామానికి చెందిన బిక్షపతితో ఎనిమిదేళ్ల క్రితం వివాహం కాగా.. చిన్న కూతురు నవనీతకు మినాజీపేటకే చెందిన మధుతో పెళ్లయింది. మధుకు రక్తసంబంధీకులు ఎవ్వరూ లేకపోవడంతో నవనీత దంపతులు, తల్లి బాలామణితో కలిసే ఉంటున్నారు. బాలమణి తమకున్న రెండెకరాల వ్యవసాయ భూమిలో కొంత భూమిని గతంలో పెద్ద కూతురు అయిన లావణ్య పేరుమీద రాసింది.. తునికి బొల్లారం సమీపంలోని భూమిని అమ్మి వచ్చిన డబ్బును చిన్నకూతురు నవనీతకు ఇచ్చింది. మరో 20 గుంటల భూమిని లావణ్యకి ఇవ్వాలని, అది పోగా మిగిలిన భూమిని నవనీతకు ఇవ్వాలని అనుకుంది.. ఇదే విషయాన్ని నవనీతకు చెప్పింది తల్లి.. కానీ, అక్కకు భూమి ఇవ్వడం ఇష్టంలేని నవనీత తల్లితో గొడవపడింది. మరోపక్క బాలమణి కొద్ది నెలల క్రితం తూప్రాన్ మండలం యావపురంలో ఉంటున్న తన అక్క కొడుకు రాయని గౌరయ్యకు రూ.3లక్షలు అప్పుగా ఇచ్చింది. ఆ విషయంలో బాలమణి, గౌరయ్యకు గొడవలు ఉన్నాయి.. ఇలా అయితే తనకు భూమి రాదు అని తల్లిని చంపేందుకు పథకం వేసింది చిన్న కూతురు.. తల్లి బతికుంటే మిగత 20 గుంటల భూమి అక్కకు వెళ్లిపోతుందని భావించింది చిన్న కూతురు నవనీత..ఎలాగైనా తల్లి అడ్డు తొలగించుకునేందుకు నిర్ణయించుకుంది.తల్లిని హత్య చేసేందుకు భర్తతో పాటు, తన తల్లి దగ్గర 3 లక్షలు అప్పుగా తీసుకున్న గౌరయ్యతో చేయికలిపింది..తమకు సహకరిస్తే రూ.3 లక్షలు తిరిగి ఇవ్వాల్సిన అవసరం లేదని చెప్పి గౌరయ్యను ఒప్పించింది. ఇక, అక్టోబరు 10వతేదీ రాత్రి తండ్రి బాలనర్సయ్య ఇంటి బయట నిద్రిస్తుండగా..నవనీత, ఆమె భర్త మధు, గౌరయ్య ఇంట్లోకి ప్రవేశించారు. నిద్రలో ఉన్న బాలమణి కదలకుండా కాళ్లు, చేతులు పట్టుకొని ముక్కు, నోరు మూసి, గొంతు నులిమి చంపేశారు. అనంతరం బాలమణి మృతదేహాన్ని ప్లాస్టిక్ కవర్లో చుట్టి గౌరయ్య తెచ్చిన ఆటోలో ఎక్కించి అయ్యప్ప చెరువు వద్దకు తీసుకెళ్లారు. అక్కడ తొలుత బాలమణి కాళ్లకు ఉన్న వెండి కడియాలు తీసుకున్నారు. ఇక ఎడమ కాలికి ఉన్న కడియం రాకపోవడంతో కత్తితో ఆ కాలును రెండుగా కోసి మరీ కడియాన్ని తీసుకున్నారు..ఆతర్వాత మృతదేహాన్ని చెరువులో పారేశారు.అనంతరం.. తల్లి కనిపించడం లేదంటూ పోలీస్ స్టేషన్ లో నవనీత ఫిర్యాదు చేయగా, పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. కాగా శనివారం నాడు చెరువులో కుళ్లిపోయిన స్థితిలో ఓ మృతదేహం లభించగా.. అది బాలమణి మృతదేహమేనని, ఆమె హత్యకు గురైందని పోలీసులు గుర్తించారు. నవనీత, లావణ్యను పోలీసులు విచారించగా..నవనీత చేసిన ఘోరాన్ని బయటపెట్టింది. దీంతో నవనీత, ఆ భర్త మధు, వారికి సహకరించిన గౌరయ్యను పోలీసులు అరెస్టు చేశారు.

# ఓరగల్లు ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య



**కరపత్రం ప్రతినిధి చీఫ్ బ్యూరో, అక్టోబర్ 20**
దీపావళి పర్వదినం సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ప్రజలందరికీ ఆనందభరితమైన దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ.. దీపావళి అనేది చీకట్లపై వెలుగు, అజ్ఞానంపై జ్ఞానం, చెడుపై మంచి గెలిచిన ప్రతీక అన్నారు. ఈ పండుగ మన జీవితాల్లో ఆశ, ఆనందం, సత్సంకల్పాలను నింపుతుందని తెలిపారు. భగవంతుడు శ్రీరాముడు రాక్షసరాజు రావణుడిని సంహరించి అయోధ్యకు చేరిన సందర్భాన్ని స్మరించుకుంటూ జరుపుకునే ఈ దీపోత్సవం, మనలోని అంధకారాన్ని తొలగించి ఆత్మవిశ్వాసం, ప్రేమ, శాంతి వెలుగులను పంచాలనే సందేశాన్ని ఇస్తుంది అని తెలిపారు. ప్రతి ఇంటా వెలిగే దీపం ఒక కొత్త ఆశాకిరణం. సమాజంలో ఐక్యత, పరస్పర సహకారం, సానుభూతి బలపడేలా పండుగ జరుపు కోవాలన్నారు. చిన్నారులు, యువకులు బాణాసంచా కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని, పెద్దల పర్యవేక్షణలో మాత్రమే పటాకులు కాల్చాలని సూచించారు. పర్యావరణాన్ని కాపాడుతూ, సురక్షితంగా, ఆనందంగా దీపావళిని జరుపుకోవాలని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను అని ఎంపీ డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు.

# దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**కరపత్రం ప్రతినిధి చీఫ్ బ్యూరో, అక్టోబర్ 20**
దీపావళి పండుగను పురస్కరించుకొని రాష్ట్ర, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. చీకటి మీద వెలుగు, చెడు మీద మంచి, దుష్టశక్తుల మీద దైవశక్తి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని అన్నారు. చీకటిని పారద్రోలే వెలుగుల పండుగగా దీపావళికి హిందూ సంస్కృతిలో విశేషమైన ప్రాశస్త్యమున్నదని పేర్కొన్నారు. సమృద్ధికి సంకేతమైన లక్ష్మీదేవిని ఆరాధించడం, కేదారీశ్వర వ్రతాలు చేయడం కూడా దీపావళి పండగ యొక్క విశిష్టత అని తెలిపారు. జీవానికి సంకేతమైన అగ్ని కొలువైన దీపాల వెలుగులు మనలో అజ్ఞానాంధకారాన్ని తొలగించి, చైతన్యాన్ని రగిలించి నూతనోత్తేజంతో ముందడుగు వేసేలా ప్రేరణనిస్తాయని అన్నారు. మనలో అంతర్జ్యోతి వెలిగినప్పుడే జీవితం పట్ల స్పష్టత ఏర్పడి ప్రతి రోజు పండుగలా ఆవిష్కృతమవుతుందని వెల్లడించారు. మనం పయినించే ప్రగతి పథంలో అడుగడుగనా అడ్డుపడే నరకాసురుల నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లక్ష్మీదేవి కృపాకటాక్షాలు తెలంగాణ ప్రజలపై ఉండాలనీ, ప్రతి ఇల్లు సకల శుభాలు, సిరి సంపదలతో విరాజిల్లాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆకాంక్షించారు. పటాకులు కాల్చే సమయంలో పిల్లలు, పెద్దలు తగిన జాగ్రత్తలు పాటిస్తూ దీపావళి పండుగను ఉత్సాహంగా, అనందంగా జరుపుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# దీపావళి శుభాకాంక్షలు తెలిపిన న్యాయవాది లడే రమేష్



**కరపత్రం ప్రతినిధి చీఫ్ బ్యూరో, అక్టోబర్ 20**
దీపావళి పండుగను పురస్కరించుకొని, న్యాయమూర్తులకు, న్యాయవాదులకు, వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ కమిటీకి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు హనుమకొండ బార్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి, ప్రముఖ న్యాయవాది లడే రమేష్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. చీకటి మీద వెలుగు, చెడు మీద మంచి, దుష్టశక్తుల మీద దైవశక్తి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని, చీకటిని పారద్రోలే వెలుగుల పండుగగా దీపావళికి హిందూ సంస్కృతిలో విశేషమైన ప్రాశస్త్యమున్నదని, సమృద్ధికి సంకేతమైన లక్ష్మీదేవిని ఆరాధించడం, కేదారీశ్వర వ్రతాలు చేయడం కూడా దీపావళి పండగ యొక్క విశిష్టత అని తెలిపారు. జీవానికి సంకేతమైన అగ్ని కొలువైన దీపాల వెలుగులు మనలో అజ్ఞానాంధకారాన్ని తొలగించి, చైతన్యాన్ని రగిలించి నూతనోత్తేజంతో ముందడుగు వేసేలా ప్రేరణనిస్తాయని అన్నారు. మనలో అంతర్జ్యోతి వెలిగినప్పుడే జీవితం పట్ల స్పష్టత ఏర్పడి ప్రతి రోజు పండుగలా ఆవిష్కృత మవుతుందని వెల్లడించారు. మనం పయినించే ప్రగతి పథంలో అడుగడుగనా అడ్డుపడే నరకాసురుల నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లక్ష్మీదేవి కృపాకటాక్షాలు తెలంగాణ ప్రజలపై ఉండాలనీ, ప్రతి ఇల్లు సకల శుభాలు, సిరి సంపదలతో విరాజిల్లాలని న్యాయవాది లడే రమేష్ ఆకాంక్షించారు. పటాకులు కాల్చే సమయంలో పిల్లలు, పెద్దలు తగిన జాగ్రత్తలు పాటిస్తూ దీపావళి పండుగను ఉత్సాహంగా, అనందంగా జరుపుకోవాలని ప్రజలను కోరారు.

# బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడిగా మహేందర్



**కరపత్రం ప్రతినిధి చీఫ్ బ్యూరో, అక్టోబర్ 20**
హనుమకొండ జిల్లా బీసీ యువజన సంఘం అధ్యక్షుడిగా కమలాపూర్ గ్రామానికి చెందిన మహేందర్ ను నియమించినట్లు వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. ఈ మేరకు సోమవారం మహేందర్ కు నియమాక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ.. బీసీ కులస్తుల ఐక్యత కోసం పనిచేయాలని, 42 శాతం రిజర్వేషన్ అమలుకై ముందుకు సాగాలన్నారు. అనంతరం మహేందర్ మాట్లాడుతూ.. బీసీ హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తానని తనపై నమ్మకంతో ఈ పదవిని అందించినందుకు బీసీ బాంధవులకు కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాడి మల్లయ్య యాదవ్, ఉమ్మడి జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ వేణుగోపాల్ గౌడ్ కు, బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా వైస్ చైర్మన్ బోనగాని యాదగిరి గౌడ్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ జాయింట్ సెక్రటరీగా ఉడుత గణేష్



**కరపత్రం ప్రతినిధి జనగాం జిల్లా**
స్టేషన్ ఘనపూర్ ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ హన్మకొండ జిల్లా జాయింట్ సెక్రటరీగా స్టేషన్ ఘనపూర్ మండలంలోని తానేదార్ పల్లి గ్రామానికి చెందిన ఉడుత గణేష్ ఎంపికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు మెరుగు రమేష్ ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఉడుత గణేష్ డివిజన్ కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ మానవహక్కులకై పోరాడి బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేయడానికి కృషి చేస్తానన్నారు. ప్రతి పౌరుడు తమ హక్కులు తెలుసుకొని స్వేచ్ఛగా బ్రతడానికి నా వంతుగా అవగాహన కల్పిస్తానని పేర్కొన్నారు.తన ఎంపికకు సహకరించిన ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు బక్కి వంశీ కు ధన్యవాదాలు తెలిపారు.


# 'చందన బ్రదర్స్' సీఎంఆర్ షాపింగ్ అధినేత కన్నుమూత..



**కరపత్రం ప్రతినిధి అక్టోబర్ 20 నేటితరం.**
చందన బ్రదర్స్, సీఎంఆర్ షాపింగ్ మాల్స్ వ్యవస్థాపకుడు చందన మోహన్ రావు(82) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఇవాళ ఉదయం విశాఖలో తుదిశ్వాస విడిచారు. సరసమైన ధరలకు నాణ్యమైన వస్త్రాలు, ఫర్నీచర్, జువెలరీ అందించే లక్ష్యంతో 1971లో చందన బ్రదర్స్ సంస్థను ఆయన ప్రారంభించారు. దూరదృష్టితో తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ రిటైల్ సంస్థగా నిలిపారు.

# పోలీసును హత్య చేసిన రియాజ్ ఎన్ కౌంటర్.

- తుపాకీ లాక్కుని దాడి చేయడానికి ప్రయత్నించడంతో పోలీసుల ఏటాక్ ..
- పోలీసు ల పై దాడి చేసి హత్యా చేసిన రియాజ్ కు తగిన గుణపాఠం..
- పోలీసు లతో పెట్టుకుంటే ఏందో... (దెబ్బకు దెబ్బ)చూపించారు. ..




**తెలంగాణ క్రైమ్ బ్యూరో అక్టోబర్ 20 కరపత్రం ప్రతినిధి**
తెలంగాణ లో కరడు గట్టిన నేరస్థుడు 61 కేసు లున్న రియాజ్ ను పోలీసు లు ఏన్ కౌంటర్ చేసారు..పోలీసు లతో పెట్టుకుంటే ఏందో ..పోలీసులు చూపించారు. మాతో పెట్టుకుంటే చూడు మీకు రియాజ్ గతి (ఏన్ కౌంటర్) అవుతుందని సమాజానికి తెలిసేల పోలిసులు సరైన రీతిలో స్పందించారని మేధావి వర్గం ఈ ఏన్కౌంటర్ ను సమర్ధించారు, పోలీసు లను హత మారిస్తే కాస్కో మా దెబ్బా అని ఏన్ కౌంటర్ తో సమాధానం ఇచ్చాడు..పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 61 కేసులో నిందితుడి గా ఉన్న హంతకుడు రియాజ్ కరోనా తర్వాత నేరాల బాట పట్టినదని మొదట ఆటో డ్రైవర్ గా వృత్తి సాగించాడని ఒకవైపు ఆటో డ్రైవర్ గా పనిచేస్తూనే దొంగతనాలు మొదలుపెట్టాడని చోరీలు చేయడం వస్తువులను విడదీసి విడిభాగాలు ముంబై కి తీసుకెళ్లి విక్రయించడం చేశాడని గత ఐదేళ్లలో రియాజ్ పై మొత్తం 61 కేసులో నమోదవ్వగా అందులో యాబై కేసులు సాధారణ దొంగతనాలకు చెందినవే.అని వివరాలను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ చైతన్య మీడియాకు వెల్లడించారు... రియాజ్ ఎన్కౌంటర్ కు సంబంధించిన వివరాలు కూడా తెలిపారు.. సీపీ సాయి చైతన్య వెల్లడించిన విషయాలు.. రియాజ్.. కానిస్టేబుల్ వద్ద ఉన్న తుపాకీ లాక్కుని ట్రిగ్గర్ నొక్కేందుకు ప్రయత్నించాడు. వెంటనే, అక్కడే విధుల్లో ఉన్న రిజర్వ్ ఇన్స్పెక్టర్ (ఆర్ ఐ ) తుపాకీ అప్పగించాలని వార్నింగ్ ఇచ్చాడు. అతడు ట్రిగ్గర్ క్లిక్ చేసి ఫైర్ ఓపెన్ చేయాలని ప్రయత్నిస్తున్నాడు. ఆర్ ఐ కాల్పులు జరపడంతో అక్కడిక్కక్కడే మరణించాడు. ఇంకా, పోస్టుమార్టం ప్రక్రియ జరుగుతుంది. నిబంధనల ప్రకారం, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం.

# నకిలీ సమాచారం కట్టడికి కొత్త చట్టం తెస్తాం: సీఎం సిద్ధరామయ్య



నకిలీ సమాచారంవ్యాప్తిని కట్టడి చేసేందుకు నూతన చట్టాన్ని తీసుకొస్తామని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ప్రకటించారు. ఏ జిల్లా అయినా, రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే.. మత సామరస్యమే ముఖ్యమన్నారు. సోమవారం మంగళూరు సమీపంలోని పుత్తూరులో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. “తప్పుడు సమాచారం వ్యాప్తికి అడ్డుకట్ట వేసేందుకు మేం ఓ చట్టాన్ని తీసుకొస్తున్నాం. తప్పుడు సమాచారం వ్యాప్తి చేసేవారిపై, ప్రజలకు నకిలీ సమాచారం అందించడం ద్వారా మత సామరస్యాన్ని దెబ్బతీసేవారిపై కేసులు నమోదు చేస్తాం” అని హెచ్చరించారు.
ఈ మేరకు నూతన చట్టం రూపొందించాలని రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి హెచ్‌కే పాటిల్‌ను సీఎం ఆదేశించారు. ఐటీ శాఖ మంత్రి ప్రియాంక్ ఖర్గే, పాటిల్ ఈ చట్టం రూపొందించేందుకు కృషిచేస్తారన్నారు. మత సామరస్య ఆవశ్యకతను సిద్ధరామయ్య నొక్కి చెప్పారు. దక్షిణ కన్నడ ప్రజలు మత సామరస్యాన్ని కాపాడుకోవడంపై దృష్టిసారించాలని విజ్ఞప్తి చేశారు. మత సామరస్యాన్ని ఎవరు దెబ్బతీస్తున్నారో తాను చెప్పబోనన్న సీఎం.. అలా ఎవరు చేస్తున్నారో అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

# దీపావళి శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ లీగల్ సెల్ అధ్యక్షులు గుర్రాల వినోద్ కుమార్



**కరపత్రం ప్రతినిధి చీఫ్ బ్యూరో, అక్టోబర్ 20**
దీపావళి పండుగను పురస్కరించుకొని, ఓరుగల్లు ప్రజలకు, న్యాయమూర్తులకు, న్యాయవాదులకు, వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ కమిటీకి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు న్యాయవాది, బిఆర్ఎస్ లీగల్ సెల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గుర్రాల వినోద్ కుమార్ దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. కాంతి చీకటిని పారద్రోలడమే కాకుండా, జ్ఞానం సత్యం యొక్క విజయానికి ప్రతీక గా నిలుస్తుందని, చీకటి మీద వెలుగు, చెడు మీద మంచి, దుష్టశక్తుల మీద దైవశక్తి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని అన్నారు. చీకటిని పారద్రోలే వెలుగుల పండుగగా దీపావళికి హిందూ సంస్కృతిలో విశేషమైన ప్రాశస్త్యమున్నదని, సమృద్ధికి సంకేతమైన లక్ష్మీదేవిని ఆరాధించడం, కేదారీశ్వర వ్రతాలు చేయడం కూడా దీపావళి పండగ యొక్క విశిష్టత అని తెలిపారు. జీవానికి సంకేతమైన అగ్ని కొలువైన దీపాల వెలుగులు మనలో అజ్ఞానాంధకారాన్ని తొలగించి, చైతన్యాన్ని రగిలించి నూతనోత్తేజంతో ముందడుగు వేసేలా ప్రేరణనిస్తాయని అన్నారు. మనలో అంతర్జ్యోతి వెలిగినప్పుడే జీవితం పట్ల స్పష్టత ఏర్పడి ప్రతి రోజు పండుగలా ఆవిష్కృత మవుతుందని వెల్లడించారు. మనం పయినించే ప్రగతి పథంలో అడుగడుగనా అడ్డుపడే నరకాసురుల నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లక్ష్మీదేవి కృపాకటాక్షాలు తెలంగాణ ప్రజలపై ఉండాలనీ, ప్రతి ఇల్లు సకల శుభాలు, సిరి సంపదలతో విరాజిల్లాలని న్యాయవాది గుర్రాల వినోద్ కుమార్ ఆకాంక్షించారు. పటాకులు కాల్చే సమయంలో పిల్లలు, పెద్దలు తగిన జాగ్రత్తలు పాటిస్తూ.. చిరు దివ్వెల వెలుగుల మధ్య దీపావళి పండుగను ఉత్సాహంగా, అనందంగా జరుపుకోవాలని ప్రజలను కోరారు.


# అవధుల్లేని అభిమానం కొండా దంపతులకే సొంతం

» గుండెల నిండా పొగరున్న జెండా వీడియో సాంగ్ పోస్టర్ ను ఆవిష్కరించిన నల్గొండ రమేష్ గౌడ్



**కరపత్రం ప్రతినిధి చీఫ్ బ్యూరో, అక్టోబర్ 20**
అవధుల్లేని అభిమానం కొండా దంపతుల అభిమానులకే సొంతమని టీపీసీసీ డెలికేట్ మెంబర్ నల్గొండ రమేష్ గౌడ్ అన్నారు. ఈనెల 23న మాజీ ఎమ్మెల్సీ.. కొండా మురళీధర్ రావు జన్మదినం సందర్భంగా కొండా దంపతుల వీరాభిమాని నిజాంపల్లి రాజు రచించి, నటించిన గుండెల నిండా పొగరున్న జెండా అనే వీడియో సాంగ్ ను నల్గొండ రమేష్ గౌడ్ సోమవారం తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి కిరణం..ఆపదొస్తే అన్ని విధాలుగా ఆదుకునే ఆపద్బాంధవుడు..ఓదార్చే మనసు కన్నా సాయం చేసే గుణమే మిన్న అని భావించే కరుణామయుడు కొండా మురళీధర్ రావు అని కొనియాడారు. కొండా మురళీధర్ రావు జన్మదినం కానుకగా అభిమాని రచించి, నటించిన ఈ సాంగ్ కొండా అభిమానుల గుండెల్లో చిరకాలం నిలిచిపోనుందని, ఈ పాటను కొండా అభిమానులు ఆదరిస్తారన్నారు. ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు కు నల్గొండ రమేష్ గౌడ్ అడ్వాన్స్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నారగోని మురళీ, కొండా దంపతుల వీరాభిమాని బత్తుల వినోద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# టపాసులు పేలి కారు దగ్ధం



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని P&T కాలనీ రోడ్ నంబర్ 2లో ఆదివారం అర్ధరాత్రి దీపావళి సంబరాల్లో భాగంగా టపాసులు కాలుస్తుండగా, ఇంటి ముందు పార్క్ చేసిన కారుకు మంటలు అంటుకున్నాయి. టపాసులు కారు కిందకు వెళ్లి పేలడంతో వాహనం పూర్తిగా కాలిపోయింది. స్థానికుల సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది వెంటనే స్పందించి మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ దుర్ఘటనలో అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.

# బాణాసంచా దుకాణాలకు భారీ డిమాండ్



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
దీపావళి పండుగ సమీపిస్తుండటంతో, బోడుప్పల్ పరిధిలోని చెంగిచెర్ల మెయిన్ రోడ్డులో ఉన్న కృష్ణ ఫైర్ వర్క్ హోల్ సేల్ షాప్, దుర్గా ఫైర్ వర్క్ హోల్ సేల్ షాపులలో బాణాసంచా కొనుగోలుకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. తక్కువ ధరలకు డిస్కౌంట్లు లభిస్తుండటంతో, ఊళ్లకు వెళ్లేవారు కూడా ఇక్కడి నుండే కొనుగోలు చేస్తున్నారు. అయితే, బాణాసంచా కాల్చేటప్పుడు పిల్లలను సురక్షితంగా చూసుకోవాలని సూచిస్తున్నారు.

# రాజన్న ఆలయంలో శృంగేరి పీఠాధిపతి





» రాజరాజేశ్వరుడికి అభిషేక పూజలు
» కోడె మొక్కు చెల్లింపు..ఆలయ విస్తరణ పనుల పరిశీలన
» పలు సలహాలు, సూచనలు

**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
ధర్మ విజయ యాత్రలో భాగంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని జగద్గురు శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధు శేఖర భారతి మహాస్వామి సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారు ఆలయంలోకి రావడంతో పూర్ణకుంభంతో అర్చకులు, అధికారులు స్వాగతం పలికారు. రాజ రాజేశ్వర స్వామికి పీఠాధిపతి అభిషేక పూజలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్వతి రాజ



రాజేశ్వరీదేవికి పూజలు చేశారు. అలాగే ఆలయ ఆవరణలోని శ్రీ వీరభద్రేశ్వర, శ్రీ వితలేశ్వర, శ్రీ నరసింహస్వామి, శ్రీ కాశీ విశ్వేశ్వర సహిత ఆంజనేయ స్వామివారికి జగద్గురు శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధు శేఖర భారతి మహాస్వామి పూజలు చేశారు. అద్దాల మండపంలో పాదుక పూజ నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులకు, భక్తులకు ఆశీర్వచనం గావించి, రాజన్నకు ప్రీతి పాత్రమైన కోడె మొక్కును చెల్లించారు. అనంతరం ఆలయ విస్తరణ పనులను పరిశీలించారు. అక్కడి నుంచి భీమేశ్వరాలయం సమీపంలోని శంకర మఠం ఆవరణలో హోమం నిర్వహించి, కలశ స్థాపన పూజలు స్వామివారు గావించారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఓపెన్ స్లాబ్ లో భక్తులకు ఆశీర్వచనం గావించారు. ధర్మ విజయ యాత్రలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్, ఎస్పీ మహేష్ బి గితే, ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, ఆర్డీవో రాధాబాయి, ఆలయ ఈఓ రమాదేవి, తహసిల్దార్ విజయ్ ప్రకాశ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఆదర్శంగా నిలువాలే...

– మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**కరపత్రం ప్రతినిధి మంథని అక్టోబర్ 20**
ఎన్నో కష్టాలను ఓర్చి ఉన్నత చదువులు చదివించిన తల్లిదండ్రుల కలలను సాకారం చేస్తూ యువతకు ఆదర్శంగా నిలువాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. గ్రూప్ 2 సాధించి తెలంగాణ సెక్రటరియేట్‌లో జీఏడీ విబాగంలో ఏఎస్ఓ ఉద్యోగం సాధించిన మంథని మండలం విలోచవరం గ్రామానికి చెందిన విజ్జగిరి సతీష్‌ను సోమవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి చదువుకుంటూ పట్టుదలతో ముందుకు పోతే లక్ష్యసాధన సులభతరమవుతుందన్నారు. ప్రభుత్వ కొలువు సాధించిన సతీష్ నేటి యువతకు ఆదర్శమని, ఆయన స్ఫూర్తితో మరికొంత మంది యువకులు ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం వస్తే తల్లిదండ్రులతో పాటు ఆ ఊరికి మంచి పేరు వస్తుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని అన్నారు.

## ప్రభుత్వ విప్ నివాసంలో శృంగేరి జగద్గురు

– పాద పూజ చేసిన ప్రభుత్వ విప్ కుటుంబం




**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
ధర్మ విజయ యాత్రలో భాగంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయానికి విచ్చేసిన శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి మహాస్వామి రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆహ్వానం మేరకు సోమవారం సాయంత్రం వారి స్వగృహానికి విచ్చేశారు.. స్వామి వారికి అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ప్రభుత్వ విప్ కుటుంబ సభ్యులు స్వామివారికి పాదపూజ నిర్వహించి, స్వామి ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# చీకటి వెలుగులను తెలియజేసే దీపావళి

– వెల్దుర్తి మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన
– కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమన్న గారినరేందర్ రెడ్డి

**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట అక్టోబర్ 20**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండల గ్రామ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమన్న గారి నరేందర్ రెడ్డి ఈ దీపావళిని అందరూ సుఖశాంతులతో జరుపుకోవాలని ఆష్షన్స్ ఇస్తున్నానని ఆయన తెలియజేశారు దీపావళి పండుగను పురస్కరించుకొని పండగ సందర్భంగా అందరూ సుఖశాంతులతో ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నానని తెలంగాణ రాష్ట్రంలో మూడవసారి జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ఓటర్లు ఇందిరమ్మ ప్రభుత్వం కావాలని కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించుకున్న కాంగ్రెస్ పార్టీ నేడు ఎన్నో అభివృద్ధి పనులను చేస్తున్న కూడా ప్రతిపక్ష పార్టీలు లేనిపోని ఆరోపణలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కించపరిచే విధంగా మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థ సర్పంచ్ ఎన్నికల్లో తాము గెలుపొంది విధంగా కాంగ్రెస్ పార్టీపై లేనిపోని ఆరోపణలు చేస్తూ ఓటర్లను మభ్యపెట్టి



విదంగానే వ్యవహరిస్తున్నారని అలాంటి ఆరోపణలు నమ్మి విధంగా తెలంగాణ రాష్ట్ర ఓటర్లు లేరని ఆయన అన్నారు రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ సర్పంచ్లు గెలుపొందించాలని ఆయన అన్నారు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల వలన తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అవ్వడంతో గత పాలికల చరిత్రను వేలెత్తి చూపడంతో కూడా కాంగ్రెస్ ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారే తప్ప గత పది సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏమి చేసిందని పత్రిక ముఖంగా ప్రశ్నిస్తున్నారని ఆయన గత ప్రభుత్వ వి ఆర్ ఎస్ ప్రభుత్వం పై మండిపడ్డారు స్థానిక సంస్థ ఎన్నికలు ఆలస్యం కావడానికి కూడా గత ప్రభుత్వం చేసినటువంటి అప్పులేనని బిసి లకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యమేనాని బీసీలకు 42 శాతం ఇవ్వడానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తులనే ఉందని కేవలం కేంద్ర ప్రభుత్వం వలనే బీసీలకు అన్యాయం చేస్తున్నారని ఆయన ఆరోపించారు బీసీలకు రిజర్వేషన్ల విషయంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎలాంటి సంక్షోకం లేకుండా బీసీలకు 42 శాతం ఇవ్వాలని ఉద్దేశంతోనే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కోరుతుందని తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు రిజర్వేషన్ ఇస్తే భారతదేశంలోని ఉన్నటువంటి ఇతర రాష్ట్రాలలో ఉన్నటువంటి బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని ఉద్దేశంతోనే తెలంగాణ రాష్ట్ర బీసీలను అనుగదొక్కే విధంగానే కేంద్ర ప్రభుత్వం పరిపాలన సాగుతుందని బీసీలకు 42 శాతం కచ్చితంగా ఇవ్వాలని ఆయన తెలియజేశారు

# నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి ఆశీర్వాదలతో బి ఆర్ ఎస్ పార్టీ నుండి ఉసిరిక పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గా బరిలోఉంటా శ్రీనివాస్ గౌడ్

**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మా సాయి పేట అక్టోబర్ 20**
మా సాయి పేట ప్రతినిధి అక్టోబర్ 20 మెదక్ జిల్లా శివంపేట మండలం ఉసిరిక పల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ గౌడ్ నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిట సునీత లక్ష్మారెడ్డి ఆశీర్వాదాలతో తాను సర్పంచ్ బరిలో ఉంటానని బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్త శివంపేట మండల ఉసిరిక పల్లి గ్రామ యువకుడు శ్రీనివాస్ గౌడ్ టిఆర్ఎస్ పార్టీవ్యక్తం చేశారు నుండి సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉంటానని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన జాతీయ భూమి ప్రతినిధితో శ్రవణ్ దొరజాతీయ భూమి ప్రతినిధితో చరవాణి ద్వారా మాట్లాడుతూ తనకు రాజకీయపరంగా 15 సంవత్సరాల నుండి రాజకీయ అనుభవం ఉందని గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్న నేటి నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిట సునీత లక్ష్మారెడ్డి వెంట ఉంటూ తాను రాజకీయం అని అనుభవ ఉచ్చారను ఆమె ద్వారానే నేర్చుకున్నామని గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఆమె వెంటనే ఉంటూ ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయిన తర్వాత టితెలంగాణ



రాష్ట్ర ఏర్పాటు అయిన తర్వాత బిఆర్ఎస్ పార్టీలోకి చేరిన ఆమె అడుగు జడలు ఉన్నాయి నడుస్తున్నామని తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడంతో గత రెండు సంవత్సరం నుండి స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి పరిపాలన నిర్లక్ష్యం ఇంతవరకు సమంజసమని ఎట్టకేలకు స్థానిక సంస్థ ఎన్నికలను నిర్వహిస్తామని అప్పుడు ఇప్పుడు అంటూ వద్దు కడుపుతున్న సందర్భలలో రిజర్వేషన్లు ప్రకటించడంతో శివంపేట మండలం విశాఖపట్నం ఎన్నికలను నిర్వహిస్తామని అప్పుడు ఇప్పుడు అంటూ పబ్బం కడుపుతున్న సందర్భలలో రిజర్వేషన్లు ప్రకటించడంతో శివంపేట మండలం ఉసిరిక పల్లి బీసీ రిజర్వేషన్ రావడంతో తాను బి.ఆర్.ఎస్ పార్టీ నుండి సర్పంచ్ అభ్యర్థిగా పార్టీ నాయకుల మేరకు నిలబడతాను అని ఆయన ఆశ క్రమం వ్యక్తం చేశారు తాను గ్రామంలో అందరితో మన యొక్క గా ఉంటూ కల్ప గోవులుగా అందరి మన్ననలు ఉన్న ఆయనను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామ అభివృద్ధిని తనకు తోచే విధంగా అభివృద్ధి చేస్తానని ఆయన తెలియజేశారు గతంలో గ్రామ అభివృద్ధికి ఎన్నో పనులు వచ్చిన గత సర్పంచ్ కూడా ఎన్నో అభివృద్ధి పనులు చేశారని అదే కోవలో తాను కూడా అభివృద్ధి చేసే విధంగానే తాను పనులను చేస్తానని తెలియజేశారు

# రూ.7 వేలు కోట్లు దాటిన బాణసంచా అమ్మకాలు



దేశవ్యాప్తంగా దీపావళి పండుగ సందర్భంగా రికార్డు స్థాయిలో బాణసంచా అమ్మకాలు జరిగాయి. బాణసంచా వ్యాపారుల సమాఖ్య నివేదికల ప్రకారం.. పండుగ సీజన్లో సుమారు రూ.7 వేల కోట్ల విలువైన బాణసంచా అమ్మకాలు జరిగాయి. గత సంవత్సరం రూ.6 వేల కోట్ల టర్నోవర్తో పోలిస్తే, ఈ ఏడాది రూ. వెయ్యి కోట్ల పెరుగుదల నమోదయ్యింది. తమిళనాడులోని శివకాశి, విరుదునగర్, సత్తూరులో అత్యధికంగా అమ్మకాలు జరిగాయి.

## ‘నడుములు విరుగుతున్నాయ్!’..

## ఇక్కడ 90-శాతం గుంతలు..2-శాతమే రోడ్లు

భారత్ సిలికాన్ వ్యాలీ బెంగళూరు నగర రోడ్ల గురించి చర్చలు కొనసాగుతున్నాయి. ఇక్కడ 90శాతం గుంతలు,రెండు శాతం రోడ్లంటూ నగర వాసులు విమర్శలు గుప్పిస్తున్నారు. గుంతలమయమైన రోడ్లను ఫొటోలు తీసి సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు.
తాజాగా,నగరంలోని వర్తుర్-గుంజూర్ ప్రాంతంలో గుంతల మయమైన రోడ్ల గురించి స్థానికంగా ఉండే ఓ వ్యక్తి ఫొటోలు తీసి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఆ పోస్టుకు నగర వాసులతో పాటు నెటిజన్లు సైతం విమర్శలు,ఆవేదనతో కూడిన కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.
ఇక ఆ ఫొటోను పోస్టు చేసిన సదరు ప్రాంత నివాసి.. సాధారణంగా..రోడ్డు పరిమాణం 98 శాతం..గుంతల పరిమాణం 2 శాతం ఉంటుంది. అక్టోబర్ 17న బెంగళూరులో తీసిన ఈ ఫొటోలో రోడ్డు కేవలం 2 శాతం మాత్రమే.. గుంతల రోడ్లు



98 శాతం ఉంది.మనం వర్తూర్-గుంజూర్‌ను గుంతలు లేనిదిగా చేయగలమా? అంటూ గ్రేటర్ బెంగళూరు అథారిటీ కమిషనర్‌కు ట్యాగ్ చేశారు. ఆ పోస్టుకు స్పందిస్తున్న నెటిజన్లు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి రోజు మా వెన్నెముకలు విరుగుతున్నాయి. పన్ను చెల్లించే ప్రజల పట్ల ఈ నిర్లక్ష్యం ఎందుకు?’అంటూ ఓ నివాసి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో నెటిజన్ ‘నేషనల్ అక్వాటిక్ హైవే’ కార్లు బోట్లుగా మారుతున్నాయి.హెల్మెట్లు లైఫ్ జాకెట్లుగా... గూగుల్ మ్యాప్స్ చెబుతోంది‘500 మీటర్లు ఈదుతూ ముందుకు సాగండి’ అని. ఇలా రోడ్లు లేక్‌లుగా మారితే..కార్లు కాదు... బోట్లే అవసరం!’అంటూ చమత్కరిస్తున్నారు.

# బిహార్ అసెంబ్లీ ఎన్నికలు.. ఆర్జేడీ అసెంబ్లీ అభ్యర్థుల జాబితా విడుదల

బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. సోమవారం (అక్టోబర్20)రాష్ట్రీయ జనతాదళ్(ఆర్జేడీ) 143 మంది అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. అనూహ్యంగా పొత్తు పెట్టుకునేందుకు చర్చలు జరుపుతున్న ఇండియా కూటమి అభ్యర్థులపై పోటీగా ఆర్జేడీ ఐదుగురు అభ్యర్థుల పేర్లను



ఖరారు చేసింది. ఇక ఆర్జేడీ విడుదల చేసిన జాబితాలో 24 మంది మహిళలు,18 మంది ముస్లిం అభ్యర్థులు ఉన్నారు.
ఆర్జేడీ 143 మంది అభ్యర్థులను ప్రకటించడంతో మహాగఠ్‌బంధన్ (విపక్షాల మహా కూటమి)లో సీట్ల పంపకాల ఫార్ములా ఆర్జేడీ (143), కాంగ్రెస్ (55), సీపీఐఎంఎల్(20), సీపీఐ(6),సీపీఎం(4),వీఐపీ (15) సీట్లు ఉన్నాయి. ఓ వైపు కాంగ్రెస్ ఇప్పటికే 60 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది.